గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని పైడివాడ అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీవేద సంస్కృతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేసినట్లుట్రస్టు చైర్మన్ పసరకొండ కిరణ్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణ సేవ పేరిట గిరిజనులకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పాడేరు సమీప గ్రామాలయిన మినుములూరు, 12వ మైలురాయి, అమ్మవారి పాదాలు, దల్లాపల్లి, లద్దాపుట్, హుకుంపేట గ్రామాల్లోని సుమారు 100 గిరిజన కుటుంబాలకు చలిని తట్టుకునేందుకు వీలుగా రగ్గులు (దుప్పట్లు) మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నా మన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ట్రస్ట్ సేవలకు గిరిజన కుటుంబాలు అభినందించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి నందనశర్మ, నిట్టల కృష్ణ ప్రసాద్, కప్పగంతుల సాయిమురళి, పెచ్చెట్టి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

హస్త కళాకారులకు స్పీకర్ అయ్యన్న పనిముట్లు అందజేత

విశాలాంధ్ర-గొలుగొండ: ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (లేపాక్షి) ఆధ్వర్యంలో 2025 26 సంవత్సరంలో వుడ్ క్రాఫ్ట్ హస్తకళ విభాగానికి చెందిన కళాకారులకు టూల్ కిట్ పంపిణీ కార్యక్రమం అవసరమైన గ్రాండ్ మంజూరయినందున ఈ కార్యక్ర మాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లాలో గొలుగొండ మండలంలోని కృష్ణ దేవి పేటలో నివసించే 50 మంది సాధారణ హస్త కళాకారులకు టూల్ కిట్లు అందించడం జరిగినది ఈ ప్రాజెక్టులో డి సి హెచ్ ఐడెంటి కార్డు కలిగిన 50 మంది కళాకారులకు ఎంపిక చేసి ఒక్కో కళాకారునికి 10,000 విలువైన టూల్ కిట్ ను పంపిణీ చేయడం జరిగినది ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏపీహెచ్డీసి 19 లేపాక్షి ఎంపోరియం ద్వారా సాధారణ మార్కెటింగ్ కి మద్దతు వివిధ క్లస్టర్లో శిక్షణ పొందిన అభివృద్ధి కార్యక్రమాలు అలాగే డిసిహెచ్ ఆర్థిక సహాయంతో చేయడం జరిగినది. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గౌరవ ప్రధాన కార్యదర్శి సోసోడియా ఐఏఎస్ హస్త చేనేతలకు గౌరవ సలహాదారు సుచిత్ర ఏళ్ళకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అస్త కళాకారులు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అధ్యక్షత నా వహిస్తూ అలాగే డి సి హెచ్ హస్త మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం విజయవాడ కార్యాలయానికి చెందిన అపర్ణ లక్ష్మి సహాయ డైరెక్టర్ నహ పలువురు అతిథులు పెదపాటి శరత్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు తారక వేణుగోపాల్ జనసేన పార్టీ అధ్యక్షులు రాజన సూర్యచంద్ర అడిగర్ల నాని బాబు కేడీపేట కార్పెంటర్ సోదరులు అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అర్జీలను మీ కోసం వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు

కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని (పి జి ఆర్ ఎస్) నేడు సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లా లో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు%Meekosam.ap.gov.in(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా కూడ అర్జీలు నమోదు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

'ఎడతెగని జ్ఞాపకాల్లో' మాజీ ఎంపీ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-అనకావల్లి: పట్టణంలో శ్రీ వివేకా నంద హాల్లో ఆదివారం కోరాడ అప్పలరాజు రాసిన ఎడతెగని జ్ఞాపకాల్లో పుస్తకాన్ని మాజీ ఎంపీ బీసెట్టి సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాలనుగుణంగా మారిన టెక్నాలజీతో పాటు పుస్తక పఠనం చాలా అవసరమని అన్నారు. అప్పలరాజు రచించిన "ఎడతెగని జ్ఞాపకాల్లో" టైటిల్ లోనే పుస్తకం గొప్పతనం అర్థమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మెరుగు మిల్లి వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు, పృథ్విరాజ్,మువ్వల రాంబాబుఅధిక సంఖ్యలో సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా నిలిచిన పంచాయతీ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర-కశింకోట: మేజర్ పంచాయతీలో కార్మికులకి ఐదవ నెల నడుస్తు ఉన్నా సరే వేతనాలు ఇవ్వకపోవడం మరియు ఇతర సమస్యలపై ఈనెల 13వ తేదీన సమ్మెబాట పెట్టిన విషయం విధితమే. ఈ సమస్యపై స్పందించిన కూటమి నాయకులు తరపున సిదిరెడ్డి శ్రీనివాసరావు,తాకాసి కృష్ణ మరియు కాంట్రాక్టర్ చేవ్వేటి నాగరాజు మరియు పంచాయతీ కార్మికులు (సిఐటియు అనుబంధం), యూనియన్ నాయకులు జి. కొండబాబు, దేవుడు, సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు సంయుక్తంగా జరిపిన చర్చలు వలన పంచాయతీ కార్మికులు తాత్కాలికంగా సమ్మె విరమించడం జరిగింది. ఈ చర్చలలో ఇప్పటివరకు ఐదవ నెల గడుస్తుందని, 15వ పే కమిషన్ గ్రాంట్లు విడుదలైన వెంటనే బకాయి వేతనాలు చెల్లించడం జరుగుతుందని కూటమ నాయకులు కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్మికులు ఒప్పుకోకపోవడంతో ప్రస్తుతానికి క్రిస్టమస్ పండగ జరుపుకునేవారు కార్మికుల్లో ఉన్నారు కాబట్టి వారిని దృష్టిలో ఉంచుకొని ఈనెల 20వ తేదీన ఒక నెల వేతనం ఇవ్వడానికి కాంట్రాక్టర్ నాగరాజు ఒప్పుకున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో పనిముట్లు మరియు సేఫ్టీ పరికరాలు ఈ వారంలోనే ఈవోఆర్డి ఇస్తామని అన్నారని అవి కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. మిగతా బకాయి వేతనాలు ఈ నెలాఖరులోగా చెల్లించడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో పంచాయతీ కార్మికులు తాత్కాలికంగా సమ్మెను విరమించుకోవడం జరిగింది. జనవరిలో మిగతా బకాయి వేతనాలు సంక్రాంతి పండగ కి ముందుగానే ఇచ్చే విధంగా కూటమి నాయకులు మరియు అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మరల సమ్మె కొనసాగించవలసి వస్తుందని తెలిపారు. అనంతరం కార్మికులు తమ విధులలో చేరారు. ఈ కార్యక్రమంలో శివ, లక్ష్మణ, అర్జునమ్మ, సత్తిబాబు, నూరిబాబు, సన్యాసమ్మ,తదితర పంచాయతీ కార్మికులు అందరూ పాల్గొన్నారు.

సభ్యులు లేని సర్వసభ్య సమావేశం..

కనీస కోరం సంఖ్య లేక ఆలస్యంగా ప్రారంభమైన సభ

సమస్యలు చెప్పడానికి సభ్యులు లేక గంటలోనే ముగింపు

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం మండల కేంద్రంలో ఆదివారం 21 వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం 10 గంటలకు ప్రారంభం కావలసి ఉండగా కనీస సభ్యులు లేకపోవడంతో ఆలస్యంగా 12 గంటలకు ప్రారంభం అయింది. నాతవరం మండలంలో 31 మంది సర్పంచులు, 18 మంది ఎంపీటీసీలు ఉన్నారు. కోరం సంఖ్య లేకపోవడంతో ఈ సమావేశమును ఆలస్యంగా ప్రారంభించి గంటలోనే ముగించడం జరిగింది. సభలో ప్రశ్నలు వేయడానికి కనీస సభ్యులు లేరు. సూపర్ సర్పంచులు ఎంపీటీసీలు సభకు హాజరవుగా, అధికారులు కూడా వారికే ప్రాధాన్యతిస్తున్నారు. సభలో కోరం సంఖ్య సభ్యులు హాజరై సంతకాలు పెట్టి వెళ్లిపోవడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడంతో వివిధ డిపార్ట్మెంట్ కిందిస్థాయి సిబ్బంది హాజరైనారు. సమస్యలు చెప్పిన పట్టించుకున్న నాధుడు లేడు పలువురు వాపోయారు. ఇదేవిధంగా సర్వసభ్య సమావేశాలు జరిగితే సమస్యలు ఎక్కడ చెప్పుకోవాలి, పరిష్కారం ఏ విధంగా కనుక్కోవాలని సమావేశం కు హాజరైన సర్పంచులు మాట్లాడుకోవడం ఒక ఎంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ సమావేశంలో ఎంపీపీ లక్ష్మణమూర్తి, జడ్పిటిసి సభ్యురాలు అప్పలనరస, నర్సీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, పిఎసిఎస్ సభ్యులు, ఎంపీడీవో పాల్గొన్నారు.

02

..

ప్రైవేటు విధానానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కదిలి రావాలి

విశాలాంధ్ర-నాతవరం: ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ద్వారా నూతన వైద్య కళాశాలలు నిర్మించాలని తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రమాదకరమైనది అని, ఈ విధానం పట్ల సామాజిక న్యాయం, విద్యార్థుల హక్కులు, ఉపాధి భద్రత, పేద మధ్య తరగతి వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతోందని, చిన్నయ్య నాయుడు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవలను రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామని, దానిలో భాగంగా ఈనెల 18వ తారీఖున మెడికల్ కాలేజీల వద్ద జరిగే ఆందోళన కార క్రమంలో మండలంలోని విద్యార్థులు, ప్రజలు, మేధావులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిన్నయ్య నాయుడు తెలిపారు.

ప్రహరీ గోడ నిధులు ఏమయ్యాయి..

సమాధానం చెప్పని అధికారులు

విశాలాంధ్ర-నాతవరం: గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు క్రింద ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడం జరిగింది. దానిలో భాగంగా నాతవరం మండలం జిల్లేడుపూడి పంచాయితీ శివారు ఆర్. వెంకయ్యపాలెం గ్రామంలో నాడు నేడు కింద పాఠశాల ప్రహరీ గోడ మంజూరు కాగా, దానిపై అప్పటి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రహరి గోడ నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి సుమారు ఒక లక్ష 48 వేల రూపాయలు నిధులను బిల్లు రూపంలో పొంది ప్రహరీ గోడ నిర్మాణం జరపలేదు. అలాగే వంటశాల గది, బాత్రూములు, ఇతర సామాగ్రులు కొరకు లక్షల రూపాయలలో నిధులు పొందారే తప్ప అరకొర సామాగ్రితోనే సరిపెట్టినారు. దీనిపై పాఠశాల చైర్మన్ ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ లాలం రమణ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ అధికారులు దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వ నిధులను ప్రభుత్వ అధికారులే కాజేస్తున్నారని సభలో అడగడం జరిగింది. కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా, మండల స్థాయి అధికారులును విచారణ చేయమనగా స్పందించలేదని సర్పంచ్ అన్నారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమానికి సిద్ధమని అన్నారు.దీనిపై అధికారులు స్పందిస్తూ విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఐక్యతతో మెలగాలి

విశాలాంధ్ర-కె.కోటపాడు : ప్రైవేట్ విద్య సంస్థల నిర్వహణలో పోటీతత్వం ఉన్నప్పటికీ సమస్యలు ఎదురైనప్పుడుఐక్యమత్యంతో పరిష్కరించుకోవాలని విశ్రాంత వీసీ ప్రొఫెసర్ ముర్రు ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని చౌడువాడ డేన్ ఉడ్ రిసార్ట్స్ లో ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ జూనియర్ కాలేజీ మేనేజమెంట్స్ అసోసియేషన్(ఎ.పి. జె.ఎం.ఎ.) అనకాపల్లి జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. అయ్యన్న జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ డాక్టర్ ఖాశీం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదితున్న ప్రైవేట్ కాలేజీల యాజమాన్యంలను అభినందించారు. ఇంటర్మీడియట్ విద్య అర్.ఐ.ఒ.వినోద్ బాబు మాట్లాడుతూ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ మార్కులతో అనకాపల్లి జిల్లాను రాష్ట్రంలో కెల్లా ప్రధమ స్థానంలో నిలపాలని ప్రైవేట్ జూనియర్ కాలేజీల యాజమాన్యాలకు సూచించారు. ఎ.పి. జె.ఎం.ఎ.రాష్ట్ర అధ్యక్షులు వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలను మించి మౌలిక వసతులు, భోదనా ఉపకారణాలతో ప్రైవేట్ జూనియర్ కాలేజీ లలో మెరుగైన బోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తు న్నామన్నారు. రాష్ట్ర కార్య దర్శి వై.ఎస్.ఎన్.ప్రసాద్ మాట్లాడు తూ ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా ప్రైవేట్ కాలేజీలు నిబద్ధత, అంకితభావంతో భోదన చేస్తున్నాయన్నారు.జిల్లా అధ్యక్షులు జనార్దన్ మాటా ్లడుతూ అర్.ఐ.ఒ. వినోద్‌బాబు సహకారతో అందరినీ సమన్వయం చేసుకుంటూ ఇంటర్ మీడియట్ విద్యాభివృద్ధికి తమవంతు కృషిచేస్తున్నామన్నారు.రాష్ట్ర డిగ్రీ కాలేజీల మేనేజమెంట్స్ అసోసి యేషన్ అధ్యక్షులు రమణాజీ మాట్లాడుతూ ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కాలేజీలు విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని, ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో జె.ఎం.ఎ.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.శేషగిరి,జిల్లా కార్యదర్శి కృష్ణ మోహన్ మాట్లాడుతూ పలు ప్రైవేట్ జూనియర్ కాలేజీల కరెస్పాండెంట్స్ పాల్గొన్నారు.

ముత్యాల వెంకటేశ్వరావు ను కలిసిన హైదరాబాద్ వ్యాపారవేత్తలు

విశాలాంధ్ర-అనకాపల్లి: కష్టాన్ని నమ్ముకొని ముందుకు వెళ్తే అనుకున్నది సాధిస్తారనేది ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్) ను చూసి నేర్చుకోవచ్చు అని హైదరాబాదీ వ్యాపారవేత్తలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక నరసింగరావుపేట లో గల ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం లో, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరావ(ఎం వి ఆర్) ను మర్యాద పూర్వ కంగా కలిశారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ. వ్యాపార రంగంలో అందరి అభిమానాలను పొందుతున్న ఎంవిఆర్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ - ఉపాధి అవకాశాలకు దారి చూపిస్తున్న మహా వ్యక్తి అన్నారు. ఎదుటి వారి బాధలను, తన బాధగా భావించే హృదయం ఎంవీఆర్ ది అని సూచించారు. తమలాంటి ఎందరో వ్యాపారస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ, చేదోడు వాదోడుగా ఉంటూ అభివృద్ధి చెందేందుకు సహకరిస్తున్నందుకు వారు ఎం వి ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం, వారి చేతుల మీదగా ఎం.వి.ఆర్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రబీ లో అపరాలు విత్తనాలు కి విత్తనశుద్ధి తప్పనిసరి

విశాలాంధ్ర-కశింకోట: సోమవరం గ్రామంలో ఆదివారం వ్యవసాయ కళాశాల నైరా నుండి వచ్చిన ఆర్ ఎ డబ్ల్యూ ఇ పి విద్యార్థులు మినుము, పెసలు లో విత్తనశుద్ధి గురించి అవగాహన కల్పించారు . ఒక కేజీ విత్తనాలు కి పది గ్రాములు సుడోమోనస్ లేదా కార్బండిజం మందుని కలిపి వేసుకోవాలని తెలిపారు. ఇలా చేయడం వలన విత్తనం ద్వారా వచ్చే వ్యాధులను నివారించడం జరుగుతుంది అని మొలక శాతం పెరుగుతుంది అని ఇంకా భూమిలో ఉండే సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. రైతులకు పొలం లోనే చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విద్యార్థులు విజయ్.సందీప్.ఆనంద్. ఆదిత్య. పద్మారావు .రాహుల్ మరియు రైతులు పాల్గొనారు.

600 కేజీల రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో ధర్మవరం సమీపంలో పిడిఎస్ బియ్యం ను పోలీసులు పట్టుకున్నారు .వివరాల్లోకెళ్తే ఆదివారం ఉదయం జాతీయ రహదారిపై ఒక ఆటోలోని బియ్యం రవాణా గమనించి స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పట్టుకున్నారు. బియ్యంతో పాటు ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు కూడా సమాచారం అందించమని ఎస్సై ఏ.విభూషణ్ రావు తెలిపారు . ఈ బియ్యమును ఎలమంచిలి రాయవరం మండలం సరిహద్దులో పట్టుకోవడంతో స్టేషన్ పరిధి గుర్తించడానికి సమయం పట్టింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సామాజిక సేవ

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : విద్యార్థులు సామాజిక సేవ చేసి పలువుర ప్రశంసాలను అందుకుంటున్నారు. నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.ఎస్ .ఎస్ యూనిట్ 2 విభాగం వారు ఏడు రోజుల స్పెషల్ క్యాంపులో భాగంగా తమ దత్తత గ్రామం అయిన నర్సీపట్నం మండలం గబ్బాడలో ప్రత్యేక సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబాలకు 12 కేజీల బియ్యంతో పాటు రగ్గులను పంపిణీ చేశారు. విద్యార్థులు చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్.ఎస్.ఎస్.పిఓ మజ్జి కొండలరావు, కామర్స్ విభాగం అధ్యాపకులు తంగేటి నానాజీ , సర్పంచ్ ఈర్ల రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి కే.రవి కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక సేవ చేయడం ద్వారా సమాజంపై బాధ్యత, దయ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. నైతిక విలువలతో పాటు పేదలకు విద్య, చెట్లు నాటడం, వృద్ధులకు సహాయం చేయడం వంటివి ముఖ్య మైన సమాజ అభివృద్ధికి దోహదపడతాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష ప్రదర్శన జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక గవర పాలెం జగన్నాథ స్వామి ఆలయం లో జరిగే లక్ష ప్రదర్శన జయ ప్రదం చేయాలని ఆలయ చైర్మన్ దాడి బుజ్జి తెలిపారు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ధనుర్మాసం సందర్భంగా ఈనెల 16 నుండి జనవరి 16 వరకు ఈ లక్ష ప్రదర్శన ఆలయ ప్రాంగణం చుట్టూ జరుగుతుందని ఆయన తెలియజేశారు.. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రామ్కీ) సూచనల మేరకు మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రెండు వందల ఇరవై సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయంలో జరిగే లక్ష ప్రదర్శనలో భక్తులు స్థానికులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ లక్ష ప్రదర్శన జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ ఆలయ ధర్మకర్తలు బుద్ధ ఆదిలక్ష్మి యల్లబిల్లి ధనలక్ష్మి కాంద్రేగుల మహాలక్ష్మి పేకేటి తులసి బూగతా కోటేశ్వరరావు ఎండపల్లి చంద్రశేఖర్ మంగళపల్లి సుబ్రహ్మణ్యం బొడ్డేడ చలపతిరావు ఆలయ అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాకవరపాలెంలో చెస్ పోటీలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: మండల కేంద్రం మాకవరపాలెం లో గల గ్రంథాలయంలో ఆదివారం చెస్ పోటీలు నిర్వహించారు. కన్నూరుపాలెం ప్రగతి చెస్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ గౌతమి లలిత కళాశిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలను మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నారాయణరావు ప్రారంభించారు. హెూరా హెూరీగా సాగిన పోటీలలో రామన్నపాత్రుడు, చరణ్, గణేష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు. అనంతరం నిర్వాహుకులు వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి చంద్రకళ, ప్రగతి చెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి డి.వి.సుధీర్ కుమార్, పి.రంగరాజు, పి.ఆదినారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

17 నుండి పల్లె మేలుకొలుపులు

ధనుర్మాసం పూజలు ప్రారంభం ....

విశాలాంధ్ర-చోడవరం : ఈ నెల 17 నుండి పల్లె మేలు కొలుపులు, 16 మధ్యాహ్నం 01.23 గంటల నుండి ధనుర్మాస ఘడియలు ప్రారంభం అవుతాయని పట్టణ వేద పండితులు ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. డిసెంబర్ 17 వేకువజాము నుండి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి ఆలయంలో తిరుప్పావై పాశురాలను పఠి%శీ%చడం జరుగుతుందని, ఈ నెల 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం కల్పించబడునని, జనవరి 14వ తేదీన ధనుర్మాస ఘడియలు ముగుస్తాయని, ఈ నెల రోజులుపాటు భక్తులు, భాగవతులు అందరూ వచ్చి స్వామివారిని దర్శించుకొని, తీర్థ, ప్రసాదాలు తీసుకొని తరిస్తారని శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు తెలిపారు.

నక్కపల్లి డివిజన్ వద్దు... మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లోనే కొనసాగించండి

- వైసీపీ సమన్వయకర్తలు బొడ్డేడ, మలసాల

విశాలాంధ్ర-మునగపాక: నక్కపల్లి డివిజన్ వద్దు...మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లోనే కొనసాగించాలని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్,అనకాపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్ పేర్కొన్నారు.మేజర్ పంచాయతీ మునగపాకలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం సమీపంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి.ఈ మేరకు మండలంలో నాగులాపల్లి, అరబుపాలెం, రాజుపేట, కాకరాపల్లి, ఒంపోలు పేట గ్రామాలకు చెందిన వైసీపీ ప్రజా నాయకులు,కార్యకర్తలతో దీక్షలో కూర్చున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రచురించిన జీ.వో 1491 ద్వారా మునగపాక మండలం అనకాపల్లి రెవిన్యూ డివిజన్ నుంచి నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌లో కలపడం అన్యాయమని ప్రభుత్వం వెంటనే 1491 జీ.వో రద్దుచేయాలని అన్నారు.అన్ని వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా గతంలో ఏ విధంగా అయితే మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగించారో అదేవిధంగా కొనసాగిం చాలన్నారు. నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో కలపడం వలన ఈ ప్రాంతానికి చెందిన అన్నివర్గాల ప్రజల సమస్యలు వివరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.కానీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడి నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ మలసాల కుమార్ రాజా,మళ్ల బుల్లి బాబు,జాజుల రమేష్,మలసాల కిశోర్,మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,జడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు,సుందరపు తాతాజీ,కాంద్రేగుల నూకరాజు,ఆడారి త్రిమూర్తులు,మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు,మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు,వైసీపీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ,బొద్దపు శ్రీరామమూర్తి, తిమ్మరాజుపేట గ్రామ ఉప సర్పంచ్ కాంద్రేగుల జగన్,మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశీబాబు తదితరులు పాల్గొన్నారు.

తురువోలు హైస్కూల్ లో చిన్నారి డాక్టర్ కార్యక్రమం

విశాలాంధ్ర-చీడికాడ: మండలంలోని తురువోలు హైస్కూల్‌లో చిన్నారి డాక్టర్ కార్య క్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుల వాడకం ప్రథమ చికిత్స పై అవగాహన కొరకు ఈ కార్యక్రమం డిజైన్ చేయబడిందని నిర్వాహకులు అన్నారు. విద్యార్థులకు సాధారణంగా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పిస్తూ వాటికి సంబం ధించిన మందులను ఎలా వాడాలో ఏం వాడాలో అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ లు వెన్నుపూస బ్రహ్మారెడ్డి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యంవి ఆర్ కృష్ణాజీ యం మానస ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు యస్ సోమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని సంవత్సరం అంతా నిర్వహిస్తామని సోమేష్ తెలియజేశారు వైద్యులు బ్రహ్మారెడ్డి, కొన్ని టెక్నిక్స్ విద్యార్థులకు నేర్పించారన్నారు. ప్రతి నెలా ఒకరోజున డాక్టర్ల సహాయంతో ప్రత్యేక ప్రోగ్రాం కూడా నిర్వహిస్తారని తెలిపారు వీటికి అవసరమైన అప్రూన్స్ స్టెతస్కోప్స్ గ్లౌస్ మందులు సోమేష్ తన స్వంత నిధులతో సమకూర్చారని అన్నారు.

ఘనంగా శ్రీ ముసిలితల్లి ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో ఉన్న దుప్పుతూరు శివారు ముసలమ్మపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీశ్రీశ్రీ ముసలితల్లి అమ్మవారు ఆలయ మొదటి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు . అమ్మవారికి ఉదయం నుంచి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు . అనంతరం మధ్యాహ్నం నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిడతల పోటీ, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు , దేవుడు , కొండబాబు , అర్జున , సన్నిబాబు , శీను , అర్జునరావు , నాయుడుబాబు , చరణ్ కుమార్ , స్వంతనాయుడు , రాజబాబు , రమాదేవి , కుమారి , మణి , శ్రావణి , త్రివేణి , పెద్ద త్రివేణి , రేవతి , రేష్మ , వైష్ణవి , పావని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారంమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ శ్రీనివాసరావు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ క్రమం తప్పకుండా జరుగుతుందని ఎంతోమందికి ఆపద సమయంలో బ్లడ్ చేరవేసి వారి ప్రాణాలను కాపాడడంలో రోటరీ సంస్థ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులైన కోరీబిల్లిపరి, గుండా సాయి ఈ కార్యక్రమం విజయవంతము అవ్వడానికి బాగా సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రకాశరావు, ట్రైనర్ సత్యనారాయణ, క్లబ్ సభ్యులు సతీష్, కేఎల్ఎన్ కుమార్ అధిక సంఖ్యలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకార సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షులుగా వాసుపల్లి

విశాలాంధ్ర-నక్కపల్లి : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లో ఆదివారం జరిగిన మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర శిక్షణ తరగతులు సందర్భంగా మత్స్యకార సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ యువ విభాగం లో మత్స్యకార సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా వాసుపల్లి శివ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా మత్స్యకార గ్రామాల్లో యువత అనేక రకాల చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మిడి మహేష్ కొలంగారి పోలయ్య ,పేర్ల వెంకటేష్ కదిరి పోలరాజు కురుందాస్ మల్లయ్య , వాసుపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజి : 2
సోమవారం 15, డిసెంబర్ 2025

తంపర మూల రైతు సంఘం అధ్యక్షుడుగా మళ్ల ప్రసాద్

– టీడీపీ నేతలు పెంటకోట విజయ్,నూక నర్సింగరావులకు రైతులు సత్కారం

విశాలాంధ్ర-మునగపాక: స్థానిక తంపర మూల రైతు సంఘం ఎన్నిక ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.అధ్యక్షులుగా మళ్ల ప్రసాద్,సెక్రటరీగా ఆడారి ముసిలినాయుడు,కోశాధికారిగా ఆడారి రామ సూరి అప్పలనాయుడు మొత్తం 12 మందితో నూతన కమిటీని ఎంపిక చేశారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్,పిఎసిఎస్ చైర్పర్సన్ విల్లూరి నూక నర్సింగరావులను తంపర మూల రైతు సంఘం రైతులు ఘనంగా సత్కరించారు.గత పాలకవర్గం ఏడాది పూర్తి కావడంతో కష్టపడి పని చేసిన మాజీ తంపర మూల రైతు సంఘం అధ్యక్షులు శరగడం జగన్నాధరావును,దొడ్డి గణేష్ లను అభినందించారు.

గోవాడ సుగర్స్ సమస్యలపై బోడె రామచంద్ర యాదవ్ వర్గం ఆరా

కార్మికులు కర్షకుల సమస్యలు చర్చించుటకు కార్యాచరణ

విశాలాంధ్ర-చోడవరం: రాష్ట్రం లోని సహకార చక్కెర మిల్లుల న్నింటిలో అగ్రగామిగా పేరొం దినది. చోడవరం కో-ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ) లో ప్రస్తుతం నెలకొన్న సభ్య రైతులు, కార్మి కుల సమస్యల మీద చర్చించు టకు, పరిష్కారం కోసం తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళిక నిమిత్తం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ప్రతినిధి వర్గం ఆదివారం గోవాడ సుగర్స్ ను సందర్శించారు. చెరకు రైతులు, కార్మికుల సమస్యలు ఫ్యాక్టరీలో క్రషింగ్ జరపడానికి తీసుకోవలసిన చర్యల కోసం సుదీర్ఘముగా చర్చించారు. సభ్య రైతుల నుండి సేకరించిన 7,000 కు పైబడి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని చోడవరం కో- ఆపరేటివ్ షుగర్స్ షేర్ హెూల్డర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంటా సన్యాసినాయుడు రామచంద్ర యాదవ్ ప్రతినిధులు నరసింహం, కోన గురవయ్య, బాలాజీ లకు అందచేశారు. గోవాడ సుగర్స్ లో నెలకొన్న సమస్యలతో చోడవరం మాడుగుల నియోజకవర్గాల్లో సుమారు రెండు లక్షల రైతు, కార్మిక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. గత ఏడాది క్రషింగ్ సీజన్ లో రైతులు సప్లయి చేసిన చెరకు పేమెంట్లు సుమారు రూ. 30 కోట్లు చెల్లించక పోవడం,.... అదే విధంగా కార్మికులకు చెల్లించవలసిన సుమారు ఏడు కోట్లు రూపాయలు చెల్లించక పోవడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలియజేశారు. రానున్న సీజన్ లో చెరకు క్రషింగ్ జరిపేందుకు ఫ్యాక్టరీ యంత్రాలు పూర్తి స్థాయిలో రిపేర్లు చేయించి, బకాయిలు చెల్లించి, సభ్య రైతులకు గతంలో మాదిరిగా ఉచితంగా దవ్వ, ఎరువులు సప్లై చేసి చెరకు సాగును ప్రోత్సాహించాలని విజ్ఞప్తి చేశారు. ఫ్యాక్టరీ ఆర్థిక సమస్యలు కార్మిక కర్షకుల జీవనోపాధి విషయాలపై అధికార ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, ఫ్యాక్టరీలో సమస్యలను పరిష్కరిం చాల్సిందిగా ఈ సమావేశం లో రామచంద్రయ్య వర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతులు మరియు కార్మిక నాయకుడు భాస్కర రావు, రామారావు, వెంకట రమణ, రామకృష్ణ రాజు, శ్రీను, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేరుకే ఉచితం ..., అంతా అక్రమమే ... !

– ప్రభుత్వ అదికారులు కను సన్నల్లో ఇసుక రీచ్ లు ....

– గ్రామాల్లో ఇసుక వేలం పాటలు ...

విశాలాంధ్ర - చోడవరం : ఉచితం పేరుతో ఇసుకాసురులు కొందరు అక్రమ మార్గంలో లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రభుత్వ ఖజానాకు చిల్లు పెడుతూ, విలువైన ప్రభుత్వ కట్టడాలను కుప్పకూలుస్తున్నారు. మండలంలో శారద, పెద్దేరు, బొడ్డేరు పరివాహక గ్రామాల్లో అక్రమ ఇసుక ర్యాంపులు కో కొల్లలు అని స్తానికులు ఆరోపిస్తున్నారు. టిడీపీ, కూటమి, వైసిపి రాజకీయ నేతల అండ దండలతో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి, పగలు తేడా లేకుండా జీవనది గర్భాల్లో జెసిబి యంత్రాలతో యదేచ్చగా ఇసుకను తవ్వుతున్నారు. దీంతో పెద్దేరు నదిపై వడ్డాది వంతెన తాచెరు నదిపై విజయరామరాజుపేట వంతెన, కట్టువాని అగ్రహారం వద్ద విశాఖ డైరీ సహకారంతో నిర్మించిన వంతెనలు కుప్పకూలాయి. ఇసుక గోతుల్లో పడి తరచూ పలు ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారు. ముద్దుర్తి, భోగాపురం, గవరవరం, లక్కవరం, జుత్తాడ, భోగాపురం, గౌరీపట్నం, వడ్డాది, దిబ్బపాలెం, తదితర గ్రామాల్లో .... నదీ పరివాహక ప్రాంతాల్లో అక్రమార్కులు ... యదేచ్ఛగా ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ప్రజాసంఘాలు మహిళలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలు శారదా నది పరివాహ ప్రాంతంలో ఉండటం వల్ల తరచూ ఇక్కడ ఇసుక లభిస్తుందని తెలిపారు. మొంథా తుపాను వల్ల రైవాడ, కోనాం, పెద్దేరు రిజర్వాయర్ల గేట్లు తెరవడం తో ఇసుక కుప్పలు తెప్పలుగా వచ్చి చేరింది. ఇదే అదునుగా కొంత మంది అనధికారికంగా లక్షలాది రూపాయలకు వేలం పాటలు నిర్వహించి ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఇసుకాసురులు కాజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అడ్డం పెట్టుకొని, కూటమి, రాజకీయ నేతలు అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్నను,, పోలీసు, రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం తో,..... అక్రమార్కులు జంకు బొంకు లేకుండా దర్జాగా అక్రమ ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో చోడవరం అనకాపల్లి తదితర పట్టణాలకు ట్రాక్టర్లతో తరలించుకు పోతున్నారని తెలిపారు. ట్రాక్టర్లకు కావలసిన కాగితాలు లేకపోయినను, కనీసం డ్రైవర్లుకు లైసెన్సులు లేక పోయినను,... విచ్చల విడిగా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. నదుల్లో ఇసుక తవ్వకాలు అత్యంత ప్రమాదమని తెలిసినను, లంచావతారులైన రెవెన్యూ, పోలీసులు కనుసన్నల్లోనే నదుల్లో ఇసుక ఆక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతోందని గ్రామస్తులు ప్రజా సంఘాలు వారు ఆరోపిస్తున్నారు. చోడవరం, మాడుగుల ఎమ్మెల్యేలు అక్రమ ఇసుక వ్యవహారంపై మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తు పోలీసు లకు, రెవెన్యూ సచివాలయం ఉద్యోగులకు సైతం అక్రమ ఇసుక వ్యాపారాలు అరికట్టా లంటూ అదేశాలు ఇచ్చామని చెప్పుకొస్తున్నారు. ఇసుక బైటకు వెళ్ళకుండా చూడాలని చెప్పినను, ఈ వ్యవహారం అంతా ఎమ్మెల్యే, కూటమి నేతల చేతులు మీదుగానే జరుగుతోందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసి వాగులు, వంకలు, నదీ ప్రాంతాల్లో భారీ గుంతలతో, నదుల పై బ్రిడ్జిలు కూలు పోతున్న పరిస్థితులున్నాయి. ఆక్రమ ఇసుక వ్యాపారం ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడంతో నదుల ఒడ్డున ఉన్న పెద్ద పెద్ద చెట్లను సైతం తొలగించి జెసిబి తో రహదారులు ఏర్పాటు చేసి ఇసుకను, . పదుల కొద్ది ట్రాక్టర్ల ద్వారా తరలించు కుకపోయి విక్రయి స్తున్నారని తెలిపారు. నదులు నుండి ఇసుక ఒడ్డుకు తీసుకు వచ్చి కుప్పలు కుప్పలుగా వేసి రాత్రిళ్లు లారిలతో విక్రయిస్తున్నారని తెలిపారు. ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్ కు 2500 వరకు నది పరివాహక ప్రాంతంలో విక్రయిస్తున్నారని, ఇతర ప్రాంతాలకు తరలించి మూడు వేల నుండ రూ. 5 వేల వరకు టాక్టర్ లోడ్ విక్రయిస్తున్నారని అన్నారు.

సామాన్యుడికి ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం చెబుతుంటే అదే సామాన్యుడుకి ఇసుకను కొనుక్కోలేని పరిస్థితి ఏర్పడింది. చోడవరం నాలుగు రోడ్లు మధ్య నుండి బహిరంగగా ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలించుకు పోతున్న పట్టించు కోక పోవడం చూస్తుంటే అధికారులు ప్రజా ప్రతి నిధులు అక్రమార్కులకు ఏ విధంగా సహకరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేదంటే సోమవారం జిల్లా కలెక్టర్ కి పిజిఆర్ఎస్ లో పిర్యాదు చేస్తామని ప్రజా సంఘాలు తెలియజేశాయి. జీవనదుల్లో ఇసుక అక్రమ తవ్వకాలను ఉన్నతాధికారులు తక్షణమే నిలిపివేయాలని, విలువైన ప్రభుత్వ కట్టడాలు జీవనధులను కాపాడవలసిందిగా పలు ప్రజా సంఘాలు మహిళలు విజ్ఞప్తి చేశారు.

పక్కాగా వందరోజుల ప్రణాళికలు అమలు

ఎంఈవో 1 కే.నరేష్

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో అన్ని ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల, కే జీ.బీ వి ఉన్నతపాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యాశాఖ ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికలను ప్రధానోపాధ్యా యులు ఆధ్వర్యంలో,ఉపాధ్యాయులు ఉత్సాహంగా కృషిచేస్తున్నారు. ఆదివారం సెలవురోజులలో సైతము విద్యార్థులను రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్ లుగా రెండువిభాగాలుగా విభజించి ,వెనుకబడిన విద్యార్థులకు(రైజింగ్ స్టార్ లకు) ప్రత్యేకశిక్షణనిస్తున్నారు.ఇటీవల రాష్ట్రవిద్యాపరిశోధనాసంస్థ ఆధ్వర్యంలో విడుదలచేసిన సిలబస్ పై శిక్షణనిస్తున్నారు.ప్రతీరోజూ కార్యాచరణ ప్రణాళికలులో పేర్కొన్నవిధముగా ఒక సబ్జెక్టుకు 20 మార్కులకుగాను స్లిప్ టెస్ట్ నిర్వహించి ఏరోజుకారోజు మార్కులను ఆన్ లైన్ లో నమోదుచేసి పిల్లల స్థాయి,ప్రగతిని అంచనావేస్తున్నారు. బడికి గైర్హాజరైన విద్యార్థులను వెంటనే ఫోన్ ద్వారా గాని, లేదా రాత్రివేళల్లో వారి ఇండ్లను సందర్శించి తల్లిదండ్రులతో మాట్లాడి రప్పించే ప్రయత్నం చేస్తున్నారు .ప్రధానోపాధ్యాయులు సైతం సెలవురోజులలో జరిగే తరగతులను దగ్గర ఉండి పర్యవేక్షణ చేసి మంచిఫలితాల సాధనకు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు.ఆదివారం మండలంలో దేవవరం హైస్కూల్ లో జరుగుతున్న ఇంగ్లీష్, ఫిజికల్ సైన్సు తరగతులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు పర్యవేక్షించారు. మండలంలో ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం ఇంగ్లీష్, పి.ఎస్. తరగతులు నిర్వహిస్తున్నారు

సంక్రాంతి సంబరాలను టీడీపీ పార్టీ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తాం

విశాలాంధ్ర-మునగపాక: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ అధ్యక్షతన గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పిఎసిఎస్ అధ్యక్షులు ముఖ్య అతిథులుగా వ్యవహరించడం జరిగినది.తెలుగుదేశం పార్టీ తరపున గత 18 సంవత్సరాలుగా ఎడ్ల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ఎటువంటి విభేదాలు లేకుండా విల్లూరి నూక నర్సింగరావు సమక్షంలో కమిటీని నిర్వహించడం జరిగింది.ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా పెంటకోట విజయ్,ఉత్సవ కమిటీ చైర్మన్గా దాడి అప్పలనాయుడు,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుగా కోరుకొండ రాంప్రసాద్,వేగి రమణబాబు,కోశాధికారిగా విల్లూరి నూక నరసింహారావు,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పెంటకోట శ్రీరామ్మూర్తి,ఆడారి కన్నబాబు సెక్రెటరీగా దాడి శివ,ఆడారి గోవిందా,రిఫరల్ గా ఆడారి రామప్పనాయుడు,వెలగా మురళి,ఆడారి లక్షణరావు,ఆర్గనైజర్స్ గా కాండ్రేగులు భాగ్యరాజు,బొడ్డెడ ప్రసాద్,శరగడం జగన్ లను నియమించడం జరిగినది.ఈ ఎడ్ల బండి పోటీల్ని గౌరీ యూత్,జూనియర్ హైటెక్ యూత్,అగ్ని స్టార్స్ యూత్ వీళ్ళ సమక్షంలో నడిపించవలసిందిగా నిర్ణయం తీసుకోవడం జరిగినది.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర-కశింకోట: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా అండగా ఉంటానని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఆదివారం ఉమ్మడి విశాఖ జిల్లా ప్రోగ్రెసివ్ రికగ్నైజేడ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బయ్యవరం ఫారెస్ట్ శారదవనంలో వన మహెూత్సవ సమారాధన కార్యక్రమం ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు డిజి నాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఇలాంటి వన మహెూత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, ఉపాధ్యాయులు అంతా సంఘటితంగా ఉండడానికి ఆహ్లాదకరమైన వాతావరణంలో స్నేహ పూరిత వాతావరణంలో ఏర్పాటు చేయడానికి ఇది ఒక మంచి వేదికన్నారు. మహిళ ఉపాధ్యాయులకు రిటైర్ అయ్యేవరకు చైల్డ్ కేర్ లీవ్ ఉపయోగించుకునే జీవో త్వరలో వస్తుందని, సర్వీస్ రూల్స్ సాధించడానికి ఉన్న అడ్డంకులు తొలగించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే మన ఉపాధ్యాయ సోదరులందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టెట్ విషయంలో ఉపాధ్యాయులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మాట్లాడడం జరిగిందన్నారు.2004 సంవత్సరం ముందు నియమించబడిన ఉపాధ్యాయులందరికీ కూడా ఓ.పి.ఎస్ అమలకు సంబంధించిన జీవో త్వరలో వన్తుందన్నారు.సి పి ఎస్ విషయంలో కూడా తగు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. ఆర్థికపరమైన బకాయిలు కూడా విడతల వారిగా ఇచ్చే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ ఈచ్ వన్ - క్యాచ్ టెన్ స్లోగన్ తో సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు, మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేకమైన బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ డిజి నాథ్, గౌరవ అధ్యక్షులు కాశీ , విశాఖ జిల్లా అధ్యక్షులు మద్దు శ్రీను, కార్యదర్శి నాగేశ్వరరావు ,అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పెద్ది నాయుడు,ఏఎస్ఆర్ జిల్లా ప్రెసిడెంట్ యు. వి.గిరి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నా భోజన విరామం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.

లివిజయనగరంలో వాణిజ్య అభివృద్ధికి మెగా ట్రేడ్ ఫెయిర్ దోహదం : జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహించే లక్ష్యంతో విజయనగరం రింగ్ రోడ్ లోని లీ పారడైజ్ లో ఏర్పాటు చేసిన 'మెగా ట్రేడ్ ఫెయిర్' (%వీజు+ూా ు=ూాణజు ఖీూా×=%) ను విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ఇటువంటి వాణిజ్య ప్రదర్శనలు స్థానిక వ్యాపారులకు, వినియోగదారులకు మధ్య వారధిగా నిలుస్తాయని పేర్కొన్నారు. వివిధ రకాల ఉత్పత్తులు, నూతన ఆవిష్కరణలు ఒకే వేదికపై అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలకు కొనుగోలు అనుభవం మెరుగుపడుతుందని, తద్వారా జిల్లా ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.యువ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ ఉత్పత్తులను విస్తృత ప్రజానీకానికి పరిచయం చేయాలని ఆయన సూచించారు..ఎల్లప్పుడూ వ్యాపార అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి కృషి చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపార సంఘాల నాయకులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

పదవికే వన్నె తెచ్చిన మహనీయులు అశోక్

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ వేత్త పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా రాష్ట్ర గవర్నర్గా నియమి తులైన శుభతరుణంలో, క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో "ఆత్మీయ సత్కార సభ"ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరై, అశోక్ గజపతి రాజుని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ.. అశోక్ గజపతి రాజు గారు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో విలువలకు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారని కొనియాడారు. గోవా గవర్నర్గా ఆయన ఎంపిక కావడం తెలుగు వారందరికీ గర్వకారణమని అన్నారు.పదవి ఆయనకు అలంకారం కాదు, ఆయనే ఆ పదవికి అలంకారం" అని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధత గవర్నర్ వ్యవస్థకు మరింత గౌరవాన్ని తెస్తుందని రఘురాజు